క్లుప్తంగా

జిల్లా జడ్జిని కలిసిన జేసీ



న్యాయమూర్తి పురుషోత్తం కుమార్‌కు పూల మొక్కను అందజేస్తున్న జేసీ లావణ్యవేణి

ఏలూరు (టూటౌన్)/ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన బి.లావణ్య వేణి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పురుషోత్తం కుమార్‌కు ఆమె పూల మొక్కను అందజేశారు. లావణ్య వేణిని జిల్లా జడ్జి అభినందనలు తెలిపారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా సరళకుమారి

ఏలూరు రూరల్ : ఎంపీడీఓగా ఎం.సరళకుమారి ఏలూరు మండల పరిషత్ పూర్తి అదనపు బాధ్యతలు సోమవారం చేపట్టారు. నేటి నుంచి సుమారు 6వ నెలల పాటు ఆమె ఎంపీడీఓ విధులు నిర్వహించనున్నారు. కొద్దిరోజుల క్రితం పూర్వపు ఎంపీడీఓ బి.ప్రణవి ప్రత్యేక శిక్షణకు వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో సరళ కుమారి ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించాలని జెడ్పీ సీఈఓ ఆదేశాల జారీ చేశారు.

ముగిసిన రాట్నాలమ్మ ఉత్సవాలు

పెదవేగి : రాట్నాలకుంటలో శ్రీరాట్నాలమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు సోమవారం అమ్మ వారిని శ్రీరాజరాజేశ్వరి దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు విఘ్నేశ్వర పూజా, నవగ్రహ మండపార్చన, పరివార దేవతార్చన, శ్రీ అమ్మవారికి నిత్యార్చన, ఉత్సవపూజ, పుష్పాలంకరణ, సహస్రనామార్చనాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ శ్రీ రాట్నాలమ్మతల్లి ఉత్సవాల్లో భాగస్వామిగా ఉండడం తన అదృష్టమన్నారు. అమ్మవారి ఆలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధనలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. మధ్యాహ్నం 12 గంటలకు దీక్షా విరమణ, అమృతోత్సవం, కుంభాభిషేకం అనంతరం మహదాశీర్వచనం, సాయంత్రం 7 గంటలకు శ్రీ లక్ష్మీగణపతి రామాంజనేయ కోలాట బృందం చినవెంకన్న శిష్యబృందం ఏలూరు వారిచే కోలాటం, రాత్రి 9 గంటలకు సినీ మ్యూజికల్ నైట్ అట్టహాసంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చక్లగొళ్ళ వెంకటేశ్వరరావు, ధర్మకర్తలు సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో సీఎం జగన్

- పార్టీ కోసం నిజాయతీగా పనిచేద్దాం
- ఎమ్మెల్యే ఆళ్ల నాని



కార్పొరేటర్లు, ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్, ఇడా చైర్‌పర్సన్ ఈశ్వరి తదితరులు

ఏలూరు టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోందని నాయకులు, కార్పొరేటర్లు మరింత నిజాయితీతో పనిచేస్తూ ప్రజలతో మమేకం కావాలని ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 50వ డివిజన్ వీవీ నగర్‌లోని మేయర్ నూర్జహాన్ గృహం వద్ద ఆయన ఏలూరు కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశం సోమవారం రాత్రి పార్టీ నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ గతంలో ఎన్నికలయ్యాక తిరిగి ఐదేళ్లకొకసారి ఓటర్ల వద్దకు వెళ్లే పరిస్థితులు ఉండేవని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రను తిరగరాస్తూ సాహసోపేత నిర్ణయాలు తీసుకుని వినూత్నమైన రీతిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారని వివరించారు. ఇలాంటి సర్వేలు చేసే దమ్ము, సాహసం ప్రతిపక్షనేత చంద్రబాబుకు లేదన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియచేయాలని పార్టీ నాయకులు, కార్పొరేటర్లకు సూచించారు. ఏలూరు నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించిన రీతిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పూర్తి చేసి నిబద్ధతను చాటుకోవాలని కోరారు. ఒకవైపు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూనే మరోవైపు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంతో ప్రజల వద్దకెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం రాజకీయరంగంలో వినూత్నమని ఆయన వివరించారు. మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఒకే ఇంటిలో అనేక పథకాలను అందిస్తూ ఒక్కొక్క కుటుంబానికి సుమారు ఈ నాలుగేళ్ళ కాలంలో రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక శ్రద్ధతో నగరంలో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ఇడా చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్దేశించిన రీతిలో నగరంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంటిలోనూ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, బండారు కిరణ్, జోన్–1 ఇన్‌చార్జి మోటమర్రి సదానందం, జోన్–2 ఇన్‌చార్జి యర్రంశెట్టి సుమన్, జోన్–3 ఇన్‌చార్జి తుమరాడ స్రవంతి, అధ్యక్షుడు మంచెం మైబాబు, కిలాడి దుర్గారావు, పార్టీ మహిళా నాయకులు నున్నా స్వాతి శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్, కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనేతలు



5వ డివిజన్‌లో ప్రజాభిప్రాయం తీసుకుంటున్న ఎమ్మెల్యే నాని



50వ డివిజన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాని, మేయర్ నూర్జహాన్

వరికి మెడ విరుపు తెగులు



చొదిమెళ్లలో పంటచేను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త ఫణికుమార్

ఏలూరు రూరల్: పంట చేనుకు వింత తెగులు శీర్షికన సోమవారం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఫణికుమార్ స్పందించారు. ఉదయం చొదిమెళ్లలో తెగులు సోకిన పంటచేను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారిణి జీవనసంధ్యతో కలిసి దొండపాడు చెరువు ఆయకట్టు కింద వాడవల్లి సాంబశివరాజు చేలో వరి కంకులను పరీక్షించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఈ చేనుకు మెడ విరుపు తెగులు సోకిందని ఫణికుమార్ తెలిపారు. దీనివల్ల గింజలు తప్పలుగా మారి ఎకరానికి 10 నుంచి 15 బస్తాలు దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఈదురుగాలుల సమయంలో ఏర్పడే ఈ తెగులు ఇతర పంటకు సోకే అవకాశం ఇక లేదన్నారు. అనంతరం రైతుకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు.

చెట్టును ఢీకొట్టిన బైక్.. ముగ్గురికి తీవ్ర గాయాలు

ద్వారకాతిరుమల: ఒక ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొన్న ఘటనలో ముగ్గురు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ ఘటన మండలంలోని తిమ్మాపురంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. జంగారెడ్డిగూడెంకు చెందిన ముప్పిడి సుజాత, ముప్పిడి రోజారాణి, ముప్పిడి సుబ్బారావు బైక్‌పై మండలంలోని ఎం.నాగులపల్లి పంచాయతీ మత్తేవారిగూడెంకు వెళుతున్నారు. ఈ క్రమంలో ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ తీవ్ర గాయాలు పాలయ్యారు. స్థానికులు హుటాహుటీన క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో భీమడోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

శ్రీవారి సేవలో గోవింద దీక్షాధారులు

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రాన్ని పలువురు గోవింద దీక్షాధారులు సోమవారం సందర్శించారు. శ్రీకాకుళంకు చెందిన వీరంతా ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం, క్షేత్ర దేవత కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయాలను సందర్శించారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

టి.నరసాపురం : అప్పలరాజుగూడెం ఏపీ గురుకుల బాలుర పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు టీఎస్ స్వామి సోమవారం తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి ఈ నెల 24వ తేదీ లోగా దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలన్నారు. అభ్యర్థులు 2021–23 విద్యా సంవత్సరాలలో వరుసగా 3, 4 తరగతులు చదివి ఉండాలని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గ్రామీణ ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, అనాథ, పీహెచ్‌సీ, సైనిక ఉద్యోగుల పిల్లలు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీ పట్టణ ప్రాంతవాసులు కూడా అర్హులే అని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష మే 20న తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో నిర్వహిస్తారన్నారు. వివరాలకు ఏపీఆర్ఎస్ డాట్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలపై ధర్నా



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న పోలవరం నిర్వాసితులు

ఏలూరు (టూటౌన్): పోలవరం 41.15 కాంటూరులో చేర్చిన 10 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, సర్వేలు చేసి తక్షణమే పరిహారం ఇవ్వాలని ఉభయగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం రాష్ట్ర నాయకులు ఎ.రవి ప్రభుత్వాన్ని కోరారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జేసీకి అందజేశారు. సీపీఎం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.కిషోర్, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ తమ సంఘీభావం తెలిపారు. నిర్వాసితుల సంఘం నాయకులు ఎర్రం శెట్టి నాగేందర్‌రావు, యర్రం సాయి కిరణ్, మేడిపల్లి బాబు, మాధవరం సర్పంచ్ చిన్నాయన, నిర్వాసితులు కోట మోహన్ రావు, బిట్ర రోశమ్మ, సారంగి లక్ష్మి, కొండమ్మ, కోండ్రు వెంకట్రావు,సయ్యద్ పెద్ద మధర్, కొండ్రు ప్రసాద్, ఊరికే ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

దోషులను వెంటనే అరెస్టు చేయాలి

దెందులూరు : కొక్కిరాయిలంక గ్రామంలో దళిత వర్గానికి చెందిన ఉచ్చుల విజయభాస్కరరావును హత్య చేసిన, చేయించిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనికళ్ల మురళీకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ముప్పవరంలోని కండ్రికనరసింహపురం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ కొక్కిరాయిలంక గ్రామానికి చెందిన పేద దళిత వర్గానికి చెందిన భాస్కరరావును అదే గ్రామంలో నివసిస్తున్న అగ్రవర్ణాలకు చెందిన కొందరు విజయ భాస్కర రావును హత్య చేశారన్నారు. హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏలూరు రూరల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశామన్నారు. దళిత సంఘం జాతీయ నేత, మాజీ ఎంపీ హర్షకుమార్ ఆధ్వర్యంలో మరోసారి మంగళవారం జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం ఇస్తామని మానవహక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళి తెలిపారు.

వడదెబ్బ నుంచి అప్రమత్తంగా ఉండండి



వడదెబ్బ నివారణకు హోమియోపతి మందులు పంపిణీ చేస్తున్న హోమియోపతి వైద్యాధికారి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండి వడగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ హోమియోపతి వైద్య శాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పీవీవీఎస్ఎన్ చౌదరి సూచించారు. హోమియో వైద్య పితామహుడు హానిమన్ 268వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక పత్తేబాద రైతు బజారులో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మధ్యాహ్నం వేళ బయట తిరగాల్సి వస్తే తలపై టోపీ ధరించి, తెల్లవస్త్రాలు ధరించాలని, ఎక్కువగా మంచినీరు తీసుకోవాలని, కొబ్బరి నీరు, మజ్జిగ వంటివి అధికంగా తీసుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రైతుబజారుకు వచ్చిన స్థానికులకు వడదెబ్బ నివారణకు సుమారు నాలుగు వేల డోసుల హోమియోపతి మందు ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత ప్రభుత్వ హోమియో ఆసుపత్రిలో హనీమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలేజీ భవనాలు నిర్మించాలని నిరసన



కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎమ్మెల్సీ సాబ్జి

ఏలూరు (టూటౌన్): ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి శాశ్వత భవనాలు నిర్మించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సామూహిక పఠనా కార్యక్రమం విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావంగా ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పాల్గొని మాట్లాడారు. ఏలూరులో 2008లో ప్రారంభించిన డిగ్రీ కళాశాలకు ఇప్పటికీ సొంత భవనాలు లేకపోవడం సరికాదన్నారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో మంజూరైన ఏడు కాలేజీలకు భవనాలు ఏర్పడగా జిల్లా కేంద్రంలోని కాలేజీకి నేటికీ భవనాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు చెట్లకింద కూర్చుని చదువుకునే పరిస్థితి ఏలూరుకే అవమానకరమన్నారు. డిగ్రీ కాలేజీకి తక్షణం స్థలంతో పాటు రూ.5 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. విద్యార్థులకు పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాకి నాని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్, ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, ఎం.అజయ్, హేలాపురి బాలోత్సవం నాయకులు గుడిపాటి నరసింహారావు, ఏఐటీయూసి నాయకలు బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సీపీఎం నగర కార్యదర్శి పి.కిషోర్ తదితరులు సంఘీభావం తెలియజేశారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	18	అరటి కాయ (1)	05–07
వంకాయలు (గులాబీ)	24	చిక్కుడు కాయలు	70
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	60
వంకాయలు (తెలుపు)	24	ములక్కాడలు	06–08
బెండకాయలు	20	కంద	46
పచ్చిమిర్చి	32	బీట్‌రూట్	36
కాకర కాయలు	30–34	కీరా దోస	36
బీరకాయలు	50	ఫ్రెంచ్‌బీన్స్	96
బీరకాయలు (పందిరి)	60	అల్లం	128
క్యాబేజీ	20	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	30	పాలకూర	10
దొండకాయలు	24	చుక్కకూర	10
బంగాళదుంపలు	20	తోటకూర	08
ఉల్లిపాయలు	20	గోంగూర	07
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	24	బఠాణీ	60
ఆనబకాయ (1)	15	క్యాప్సికమ్	64
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	26

శ్మశానవాటిక అభివృద్ధి

పెదపాడు : పెదపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న విశ్వబ్రాహ్మణుల శ్మశానవాటికను సోమవారం అభివృద్ధి చేశారు. ఈ శ్మశానవాటిక పెద్ద గొయ్యిగా ఉండడం, ఈ ప్రాంతంలో చెత్త పడవేస్తుండడంతో విశ్వబ్రాహ్మణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. దీంతో పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తన సొంత నిధులతో శ్మశానవాటికను అభివృద్ధి చేయించారు. గొయ్యిలా ఉన్న ఆప్రాంతాన్ని మట్టితో నింపారు. దీంతో పాటు చుట్టూ ఫెన్సింగ్ వేసుకునేందుకు రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు లక్కోజు సాంబశివరావు, గిరిజాల శ్రీనివాసాచారి, గిరిజాల రాజేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

పెదపాడు : స్థానిక పెదపాడు మానవత శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. పెదపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సోమవారం పౌష్టికాహారం పొట్లాలను పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ చక్రవర్తి చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో సుమారు 80 మందికి ఆహార పొట్లాలు అందించినట్లు చెప్పారు.

కొల్లేరు గ్రామాల్లో పథకాలపై హర్షం



గుడివాకలంలో లబ్ధిదారులకు బ్రోచర్ అందజేస్తున్న నాయకులు



ప్రత్తికోళ్లలంకలో ప్రజాభిప్రాయం సేకరించిన నాయకులు

ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలపై కొల్లేరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అన్నారు. సోమవారం పార్టీ నాయకులు, తేరా ఆనంద్, మండల కొండలరావు, గుర్రం శివ తదితరులతో కలిసి ఆయన గుడివాకలంక, ప్రత్తికోళ్లలంకలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషిని కొల్లేరు ప్రజలు కొనియాడుతున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి పనులకు ప్రజలు నేడు కళ్లారా చూస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జయమంగళ రామారావు, బాపనయ్యతో పాటు బలే సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	27
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	34
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	28
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	27

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	28
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	34
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	19
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	28
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	30
ఏలూరు – బీహెచ్‌ఈఎల్	22.15	34820	33
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	09.00	4794	33
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు –తిరుపతి	16.00	4830	33

సంక్షేమ క్యాలెండర్ ఘనత వైఎస్సార్‌సీపీదే

పెదపాడు : సంక్షేమ పథకాల అమలు కోసం సంక్షేమ క్యాలెండర్‌ను విడుదల చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడు గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి గడప గడపకూ వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న కరెంటు మీటర్లు మా ఆధార్‌కు లింక్ అయినందున ఫించను రాలేదని, డ్రెయినేజీలు నిర్మించాలని, రహదారులు అభివృద్ధి చేయాలని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖా అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, నర్సాపురం నియోజక వర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి రాకుండా ప్రణాళిక

దెందులూరు : దెందులూరు నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక రూపొందించినట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.గిరిబాబు, డివిజనల్ ఇంజనీర్ సీహెచ్ రమేష్, దెందులూరు ఏఈ ఎం.రాజేంద్ర ప్రసాద్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ అధికారులు ప్రస్తుత పరిస్థితి తెలుసుకుని ఏ గ్రామంలోని తాగునీటికి సంబంధించి సమస్య రాకుండా ముందస్తుగా మంచినీటి చెరువులు నింపుకోవాలన్నారు. పైపులైన్ లీకేజీలు, చెరువులు మరమ్మతులు, ఇతర సమస్యలు గుర్తించి యుద్ధప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలన్నారు. తాగునీటికి సంబంధించి ప్రజల నుంచి ఏ ఒక్క ఫిర్యాదు రాకుండా గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో సహాయ సహకారాలు అందించాలన్నారు. దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాల్లోని చెరువులు, పైపులైన్లు, ట్యాప్‌లపై సమీక్షించారు. కొవ్వలి సీపీడబ్ల్యూ స్కీం, చెరువు నింపడం, ఆ చెరువు ద్వారా 7 శివారు గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్న విషయాన్ని ప్రత్యేకంగా ఎమ్మెల్యే ప్రస్తావించారు. సమీక్షా సమావేశంలో ఎస్ఈ సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల పర్యటన చేసి సమస్యలను పరిష్కరించి అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. మరోసారి అధికారులతో సమావేశం నిర్వహించి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, కొవ్వలి గ్రామ పార్టీ అధ్యక్షులు కాటి సుధాకర్ పాల్గొన్నారు.